క్లుప్తంగా

ఘనంగా తొలి శుక్రవారం పూజలు



రేపల్లె: శ్రావణ మాసం తొలి శుక్ర వారం సందర్భంగా పట్టణంలోని గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అమ్మవారికి వేకువజామునే సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంక రించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని సారెను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు.

ఐలవరంలో తులసీదాస్ జయంతి



ఐలవరం(భట్టిప్రోలు): పరమ రామ భక్తుడైన తులసీదాస్ జయంతిని శుక్రవారం భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో కొలువైన వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమర సత సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యన్నా రాయణ తులసీదాస్ గొప్పతనం గురించి భక్తు లకు తెలియజేశారు. దేవాలయంలో కొలువైన ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలను దేవాలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయ ణం, భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిం చారు. మంగళగిరికి చెందిన అంది రవీంద్ర (మంగళగిరి) సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు, కొతరపు శివశంకరరావు సిద్ధాంతి, సుబ్రహ్మణ్య ప్రసాద్, క్రాప రవికుమార్, బి.వీరరాఘవయ్య, మాచర్ల రంగారావు, కొసనం వాణి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సొసైటీల ద్వారా సేవలు అందించాలి

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు: రైతులకు వ్యవసాయ సహకార సం ఘాల ద్వారా మంచి సేవలు అందించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కొల్లూరు మండలంలోని క్రాప గ్రామంలో శుక్ర వారం క్రాప కో ఆపరేటివ్ సొసైటీ చెర్మన్‌గా కోగంటి హరిప్రసాద్, డైరెక్టర్లుగా తుమ్మల వీర వెంకట బాపయ్య, డొక్కు నాగేశ్వరరావు చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం చేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ గొటిపాటి పూర్ణ కుమారి, మైనేని మురళీకృష్ణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, జొన్నల గడ్డ విజయబాబు పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

వరిలో కలుపు నివారణపై సూచనలు

భట్టిప్రోలు: వరి వెద పద్ధతిలో కలుపు నివార ణపై రైతులకు మండల వ్యవసాయశాఖా ధికారి బి.బ్రహ్మారెడ్డి శుక్రవారం తగు సూచ నలు చేశారు. భట్టిప్రోలు పరిధిలో సాగు చేసిన పంట పొలాలను సిబ్బందితో కలసి సందర్శిం చారు. ఈ సందర్భంగా వెద పెట్టిన వరి పొలా లకు 25 రోజుల్లో బిస్‌పైరీబాక్ సోడియం 10% ఎస్‌సీ (నామినీగోల్డ్) ఒక ఎకరాకు 80 నుంచి 100 గ్రాములు పిచికారీ చేయాలని సూచిం చారు. అలాగే ఆల్‌మిక్స్ (మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ 10%, క్లోరి మ్యూరాన్ ఇథైల్ 10% డబ్ల్యూపీ)ను ఒక ఎకరాకు 85 గ్రాములు 5 నుంచి 6 ట్యాంకులు పిచికారీ చేయాలన్నారు. సరైన మోతాదును సరైన సమయంలో పిచికారీ చేయడం వల్ల కలుపు నివారణ సులభ తరమవుతుందన్నారు.

క్షేత్ర పర్యటన ద్వారా వ్యవసాయంపై శిక్షణ



దుగ్గిరాల: ఎరుకలపూడి, పెదపాలెం, అత్తోట గ్రామాలలో తెనాలి సబ్ డివిజన్ ఏడీఏ కె.రా జకుమారి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న సిబ్బంది శుక్రవారం ప్రత్యక్షంగా ప్రాకృతిక వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమంలో డెమో పద్ధతులలో బీజామృతం, ఘన, ద్రవ జీవామృతాం, నీమాస్త్రం, చీడపీడలను నివా రించే వివిధ కషాయాలు తయారీ.. వాడే విధా నాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో ఆదర్శ రైతు కృష్ణ ప్రసాద్, ఏవో ఆర్.విజ యబాబు, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరి నాట్లకు శ్రీకారం

- నీటి వసతి ఉన్న ప్రాంతాలలో వరి నాట్లు వేస్తున్న రైతులు
- మురుగు కాల్వలు, వర్షపునీటితో సాగు చేస్తున్న వైనం



నగరంలో వరినాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు



వరినారు పిడులను చిమ్ముతున్న కూలీలు

నగరం: ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరి నాట్లకు శ్రీకారం చుట్టారు. తీర ప్రాంతంలోని నగరం మం డలంలో నగరం, సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం తది తర గ్రామాలలో మురుగుకాల్వల పరిధిలో ఉన్న పంట పొలాల్లో రైతులు వరి నాట్లు వేస్తున్నారు. మురుగుకాల్వల్లోని నీటితో గత 20 రోజుల క్రితం నారుముడులు పోసిన రైతులు నారు యాతకు రావడంతో వరి నాట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి తోడు గత నాలుగు రోజులుగా వర్షాలు కురు స్తుండడంతో వరి నాట్లు మండలంలో జోరుగా సాగుతున్నాయి. మండలం లో ఏటా 28 వేల ఎకరాలలో ఖరీఫ్ వరి పంటను సాగు చేయాల్సి ఉంది. గత ఏడాది సాగునీటి సమస్య వల్ల కనీసం 50 శాతం కూడా పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ ఏడాది మేలో కురిసిన వర్షాల కారణం గా రైతులు ముందుగానే వరి సాగుకు సమాయత్త మయ్యారు. నీటి వస తి, బోర్లు ఉన్న రైతులు 25 రోజుల క్రితం వరి నారుమడులు పోయడం తోపాటు మూడు రోజుల నుంచి వర్షాలు పడుతుండ టంలో రైతులు ఇప్పుడు వరి నాట్లకు సిద్ధమయ్యారు.

కళకళలాడుతున్న పొలాలు

రేపల్లె ప్రధాన మురుగుకాల్వ ఓల్డ్, న్యూకోర్స్ పరి ధిలో నగరం, కమ్మవారిపాలెం గ్రామాలలో, సజ్జా వారిపాలెం డ్రెయిన్‌పరిధిలోని పంట పొలాల్లో వరి నాట్లు వేస్తున్నారు. డీజిల్, విద్యుత్ ఇంజన్ల సహాయంతో మురుగుకాల్వల్లో నీటిని పెట్టి నాట్లు వేస్తున్నారు. సుమారు 500 ఎకరాలలో వరి నాట్లు వేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. మరి కొంత మంది రైతులు నారును ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి నాట్లను పూర్తి చేస్తున్నారు. వరి నాట్లు పూర్తవ్వడంతో పంట పొలాలు పచ్చగా కళ కళలాడుతున్నాయి. ఈ సమయంలో నాట్లు వేస్తే రబీలో కూడా ఆశించిన దిగుబడులు వస్తాయని రైతులు పేర్కొంటున్నారు.

మహిళలు, యువతను మోసం చేసిన చంద్రబాబు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



పేరలిలో హాజరైన ప్రజలు

కర్లపాలెం: మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి.. యువతకు నిరుద్యోగ భృతి అని హామీ ఇచ్చి ఈ పథకాలను అమలు చేయకుండా సీఎం చంద్ర బాబు మహిళలు, యువతను మోసం చేశాడని బాపట్ల మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి చెప్పారు. కర్లపాలెం మండలంలోని పేరలి, పెదగొల్లపాలెం గ్రామాలలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు అధ్యక్షతన బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కోన రఘుపతి తొలుత పేరలి గ్రామంలో డాక్టర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పెదగొ ల్లపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలకు నగదు బదిలీ చేస్తుంటే రాష్ట్రం శ్రీలంక అవుతుం దని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు అధికారంలోకి వచ్చిన సంవత్సరానికే రూ.1.72 వేల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే జగన్ హెలికాప్టర్‌లలో తిరుగుతు న్నాడని ప్రజలను తప్పుదారి పట్టించిన చంద్ర బాబు.. ఇప్పుడు ఆయనతో పాటు ఆయన తనయుడు లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌క ళ్యాణ్‌లు మూడు హెలికాప్టర్‌లలో తిరుగుతు న్నారని కోన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, వైస్ ఎంపీపీలు కాగిత బుల్లియ్య, పందరబోయిన సుబ్బారావు, వైఎస్సా ర్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు చిక్కాల సాగర్, మైనార్టీ సెల్ బాపట్ల నియోజకవర్గ అధ్య క్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, సర్పంచ్‌లు మల్లెల వెంకటేశ్వర్లు, యల్లావుల సురేష్‌యాదవ్, దేవరకొండ అంకమ్మ, నాదెండ్ల భానుప్రకాష్, అక్కల శ్రీనివాసరెడ్డి, పేరలి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలగల ధర్మేంద్ర, నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, జయభారత్‌రెడ్డి, చిరంజీవి, నాగేశ్వరరావు, అక్కల అర్జున్‌రెడ్డి, మార్పు బెనర్జి, రత్నం, నాగరాజురెడ్డి, అయ్యప్పరెడ్డి, మిద్దిబో యిన శివరావు, ప్రసాద్, పందరబోయిన శ్రీనివాసరావు, స్వామిరెడ్డి తదితరులు ఉన్నారు.

తొలగించిన ఫ్లెక్సీ మళ్లీ ఏర్పాటు

వైఎస్సార్‌సీపీ జెండా దిమ్మెపై టీడీపీ ఫ్లెక్సీ



పెనుగుదురుపాడు గ్రామంలో మరలా వైఎస్సార్‌సీపీ జెండా దిమ్మెపై ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీ

చుండూరు(వేమూరు): వైఎస్సార్‌సీపీ జెండా దిమ్మెపై మరలా టీడీపీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. చుండూరు మండలంలోని పెనుగుదురుపాడు గ్రామంలో ఈ నెల 17వ తేదీన రాష్ట్ర హోం మం త్రి వంగలపూడి అనిత సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ సంద ర్భంగా ఫ్లెక్సీని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అడ్డంగా, వైఎస్సార్‌సీపీ జెండా దిమ్మెపై ఏర్పాటు చేశారు. గురువారం గ్రామం లో నిర్వహించిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎ స్సార్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు ఫ్లెక్సీ అడ్డంగా ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఫ్లెక్సీ తొలగించారు. గురువారం అర్ధరాత్రి టీడీపీ కార్యకర్తలు తొలగించిన చోట మళ్లీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో టీడీపీ కార్యకర్తలు, వైఎస్సా ర్‌సీపీ కార్యకర్తల మధ్య గొడవలు జరిగే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గొడవలు జరగకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పీ 4 కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు

మండల ప్రత్యేకాధికారి ఎం.నాగిరెడ్డి



వేమూరు: పీ 4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను అభివృద్ధి చేయడం జరుగుతుం దని బాపట్ల జిల్లా డిప్యూటీ కలె క్టర్, మండల ప్రత్యేకాధికారి ఎం.నాగిరెడ్డి తెలిపారు. వేమూరు మండలంలో ఎంపికై న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిది ద్దడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఎంపికైన పీ 4 గ్రామాల్లో బంగారు కుటుంబాలను దత్తత తీసు కొని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం పీ 4 కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి మండలానికి స్పెషల్ అధి కారులను నియమించడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో తహసీల్దారు సుశీల పాల్గొన్నారు.

పెరవలి గ్రామంలో దొంగల దోపిడీ



వేమూరు: దొంగలు ఓ కిరాణా షాపులో దొం గతనం ఘటన మండలంలో జరిగింది. వేమూరు మండలంలోని పెరవలి గ్రామంలో ఆదిత్య జనరల్ స్టోర్‌లో గురువారం రాత్రి ముగ్గురు వ్యక్తులు షాపు తాళాలు తీశారు. షాపులో కొంత నగదు, సీసీ కెమెరా వస్తువులు తీసుకొని వెళ్లారని షాపు నిర్వాహకులు తెలిపారు. చావలి గ్రామంలో ద్విచక్ర వాహనం కూడా తీసుకెళ్లారని బాధితులు తెలిపారు. పెరవలి కిరాణా షాపు నిర్వాహకులు శుక్రవారం ఉదయం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధి తులు కోరారు.

చేసిన మేలు ప్రజలకు తెలిపేందుకే సుపరిపాలన తొలి అడుగు

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

కర్లపాలెం: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో సం వత్సర కాలంలో అమలు చేసిన పథకాలను ప్రజ లకు వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. మండల పరి ధిలోని కొత్తనందాయపాలెంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మం త్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ గ్రామంలోని కొన్ని గృహాలకు వెళ్ళి పాంప్లేట్లు అం దజేశారు. ఉదయం 11 గంటలకు రావలసిన మం త్రి మధ్యాహ్నం 1 గంటకు రావటంతో ఆయన కోసం ఎదురు చూసిన స్థానికులు అసౌకర్యానికి గురయ్యారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయబోతున్నామని మంత్రి తెలి పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆట్ల వెంకటే శ్వరమ్మ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, నాయకులు ఆట్ల అయ్యప్పరెడ్డి, రావి రాంబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ మాస పూజలు



పెదపులివర్రు గ్రామ దేవత గోగులమ్మ తల్లి



ప్రత్యేక అలంకారంలో ఆదెమ్మ తల్లి



ప్రత్యేక అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చిన అమ్మవార్లు

భట్టిప్రోలు: శ్రావణమాసం మొదటి శుక్రవారం పుర స్కరించుకుని దేవాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసంలో దేవాలయ సన్ని ధిలో సామూహికంగా నిర్వహించే పూజల వల్ల సత్ఫ లితాలు పొందుతారని, అమ్మవారికి కుంకుమార్చన చేయటం వల్ల మహిళలు సౌభాగ్యవంతులు అవు తారని వేద బ్రాహ్మణులు పేర్కొన్నారు. పెదపులివ ర్రులో కొలువైన బాలాత్రిపురసుందరి, పేరిందేవి, గ్రామ దేవత గోగులమ్మ తల్లి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే భట్టిప్రోలు, అద్దేప ల్లి గ్రామ దేవతలు దండిపార్వతి, ఆదెమ్మ తల్లి, అలాగే భట్టిప్రోలు శ్మశానవాటికలో కొలువైన గుండి పార్వతికి పూజలు నిర్వహించారు. కోనేటిపురంలోని నాగేంద్రస్వామి, ఓలేరు గ్రామ దేవత ఓలేటమ్మ తల్లి, వెల్లటూరు గ్రామ దేవత కట్లమ్మ తల్లి దేవాలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లకు సామూహికంగా పూజలు నిర్వ హించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.

నామ పారాయణను జయప్రదం చేయాలి



తెనాలిటౌన్: పవిత్ర శ్రావణమాసం పురస్కరిం చుకుని స్థానిక షరాఫ్ బజార్‌లోని శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం లో 108 సార్లు గోవిందనామాల పారాయణ, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఆలయ ఈవో హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవి ష్కరించారు. ఈవో హరిప్రసాద్ మాట్లాడుతూ గోవింద నామాల పారాయణ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణలో భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శ్రీ విఖనస శ్రీని వాస ట్రస్ట్, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సం కీర్తన బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశం లో అర్చకులు ఆర్.శ్రీనివాసమూర్తి, కిరణ్, ట్రస్ట్ సభ్యులు రామానుజదాసులు పాల్గొన్నారు.

ఇంటింటా కూటమి మోసాలపై చర్చ

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



బేతపూడిలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన

బాపట్ల: ఇంటింటా కూటమి మోసాలపై చర్చ సాగుతుందని, ప్రజలు చంద్రబాబు ఇచ్చిన హామీల మోసాలపై చర్చించుకుంటున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. మం డలంలోని బేతపూడి గ్రామంలో శుక్రవారం రాత్రి బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం, పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సదర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బేతపూడి తర లివచ్చింది. చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదంటూ ప్రజలు కోన ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని వివ రించారు. కోన మాట్లాడుతూ అధైర్యపడొద్దని, మళ్లీ మన వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. మిగిలిపోయిన పనులన్నింటినీ నేర వేర్చుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామని సూచించారు. పార్టీని నమ్ముకున్న వారం దరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారా యణరెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మరు ప్రోలు ఏడుకొండలరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, గవిని కృష్ణమూ ర్తి, గ్రామ నూతన అధ్యక్షులు కోటా సుబ్బారెడ్డి, సింగారెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అంకమ్మ రావు, నర్రావుల వెంకట్రావు, షేక్ సయ్యద్‌మీర్, జోగి రాజా తదితరులు ఉన్నారు.

• అప్రమత్తంగా లేకపోతే... డ్రెయిన్‌లోకే...



రేపల్లె- ఉప్పూడి డ్రెయిన్‌పై ప్రమాద భరితంగా ఉన్న వంతెన

రేపల్లె: రేపల్లె పట్టణం నుంచి ఉప్పుడి వెళ్లే రహ దారిలో ఆర్ఎం డ్రెయిన్‌పై ఉన్న వంతెన ప్రమాద భరితంగా ఉంది. వంతెనకు ఒకవైపు ఉన్న సైడ్ వాల్ శిథిలమై విరిగిపోయింది. ఉప్పూడి గ్రామం నుంచి రేపల్లె పట్టణంకు రాకపోకలు సాగించాలంటే ఈ వంతెనపై నుంచి వెళ్లాల్సిందే. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ఈ వంతెన పై నుంచే రాకపోకలు సాగిస్తుం టారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యా ర్థులు సైకిళ్లపై వెళుతుంటారు. అయితే వంతెనకు ఒకవైపు ఉన్న సైడ్ వాల్ శిథిలమై విరిగిపోవడం తో ఆ ప్రాంతంలో ప్రయాణం ప్రమాదభరితం గా మారుతోంది. వంతెనపై ఏ మాత్రం అప్రమ త్తంగా ఉన్నా కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవ డంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి శిథిలమైన సైడ్ వాల్స్‌ను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్మీ జవాను కుటుంబానికి ఆర్థిక సహాయం



రవి కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీల

నగరం: సైనికుల సంక్షేమానికి రిటైర్డ్ సైనికులు, విధులలో ఉన్న సైనికులు కృషి చేయడం అభినంద నీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీల చెప్పారు. మండలంలోని చిరకాల వారిపాలెం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఉప్పాల రవి ఇటీవల జమ్మూకశ్మీర్‌లో మృతి చెంద డంతో శుక్రవారం సైనిక్ అసోసియేషన్ తరపున రూ.లక్ష ఐదు వేల నగదును అందజేశారు. ఈ సం దర్భంగా గుణశీల మాట్లాడుతూ సైనికులు, మాజీ సైనికులు అందరూ కలిసి డెల్టా సైనిక్ అసోసియే షన్ గ్రూప్‌గా ఏర్పడి సైనికుల సంక్షేమానికి చేయూత నందించడం హర్షణీయమన్నారు. అసోసి యేషన్ తరపున ఇప్పటివరకు నలుగురు సైనికుల కుటుంబాలను ఆదుకున్నట్లు తెలిపారు. అనం తరం రవి కుటుంబ సభ్యులకు నగదును అంద జేశారు. కార్యక్రమంలో సుబేదార్ వేణుగోపాల్, హవల్దార్ నజీర్ బాషా, నరేంద్ర, డెల్టా సైనికుల గ్రూప్ అడ్మిన్ చింతల నాగరాజు పాల్గొన్నారు.

రోడ్లపై నీరు.. గ్రామస్తుల ఇబ్బందులు



మాతిపాలెం గ్రామంలో రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు

అమర్తలూరు(వేమూరు): వర్షాలు వల్ల రోడ్లపై నీరు నిలిచి పోయినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. అమర్తలూరు మండలం లోని మాతిపాలెం గ్రామంలో రోడ్లపై వర్షపు నీరు నిలిచి పోయింది. దాదాపు వారం రోజులుగా కురుస్తున్న వర్షా లకు గ్రామస్తులు రోడ్లపై నిలిచిన వర్షపు నీటితో అవస్థలు పడుతున్నారు. వర్షపు నీటిలోనే నడుచుకుంటు వెళుతు న్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో నీటిలో నడిచి వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉం దని చెబుతున్నారు. గ్రామంలో సైడ్ కాలువలు లేకపో వడంతో నీరు నిలిచిపోయిందని, పంచాయతీ అధి కారులు సైడ్ కాలువలు తీసి రోడ్లపై నిలిచిపోయిన నీరు బయటకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పునీత ఆంతోని దేవాలయానికి ఆర్థిక సహాయం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధి గుండిమెడలో గల పునీత ఆంతోని వారి దేవాలయ పునః నిర్మాణానికి టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ శుక్ర వారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెవ. ఫాదర్ నల్లపాటి బాబు మాట్లాడుతూ.. దేవాలయ పునః నిర్మాణానికి కిరణ్ రూ.2.50 లక్షలను చెక్కు రూపంలో అందజేశారని అన్నారు. కార్యక్రమంలో గుండిమెడ రమేష్ బాబు, చిగురుపాటి సుబ్బారావు, అంకినీడు, పాములు, సంతోష్, ఏసుపాదం , సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలి

దుగ్గిరాల: పసుపు బాధిత రైతులకు క్వింటాకు రూ.7 వేలు చొప్పున నష్ట పరి హారాన్ని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వడ్డేశ్వరంలోని కేబీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఒప్పదం ప్రకారం చెల్లించాల్సిన నగదును ఇంత వరకూ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (వేమూరు, రేపల్లె)
90109 62225 (పొన్నూరు, బాపట్ల)
Office mail : sakshigntadvt@gmail.com